విలేకరులు కావలెను
'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో
ఆంధ్ర ప్రదేశ్ మరియు
తెలంగాణ రాష్ట్రాలలో
అన్ని జిల్లాలకు, మండలాలకు
నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు,
మండల విలేకరులు కావలెను.
98498 39560

Cell : 98498 39560
RNI.No : APTEL/2021/80994
Dare to Write... Dare to fight

# వజ్రభారతి

vajrabharathi@gmail.com
ఎడిటర్ :
పమ్మి ఏడుకొండలు
సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక

సన్ హాస్పిటల్
Dr. S.SOBHA SARAN
95155 50525, 98662 21525
24/7

సంపుటి : 5 సంచిక : 159 ఎడిటర్ : పి.ఏడుకొండలు వెల : 2 రూపాయిలు తేదీ: శనివారం 6-6-2026 పేజీలు : 8 E-mail:vajrabharathi@gmail.com

# శ్రద్ధాంజలి



శ్రీమతి **మట్టపర్తి సత్యవతి** గారు

**తణుకు**

జననం : 1955 మరణం : 27-05-2026

మా మిత్రులు, శ్రేయోభిలాషి, ఎమ్. కనకేశ్వరరావు (జెమిని కనకం) గారి మాతృమూర్తి కీ॥శే॥ శ్రీమతి మట్టపర్తి సత్యవతి గారి మృతికి చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

## ఏపియుడబ్ల్యూజె జిల్లా కార్యవర్గ సభ్యులు & ఏరియా ప్రెస్ క్లబ్ సభ్యులు-తణుకు

విలేకరులు కావలెను
'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో
ఆంధ్ర ప్రదేశ్ మరియు
తెలంగాణ రాష్ట్రాలలో
అన్ని జిల్లాలకు, మండలాలకు
నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు,
మండల విలేకరులు కావలెను.
98498 39560

Cell : 98498 39560
RNI.No : APTEL/2021/80994

# వజ్రభారతి

Dare to Write... Dare to fight

vajrabharathi@gmail.com

ఎడిటర్ :
పమ్మి ఏడుకొండలు

సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక

సంపుటి : 5 | సంచిక : 159 | ఎడిటర్ : పి.ఏడుకొండలు | వెల : 2 రూపాయిలు | తేదీ: శనివారం 6-6-2026 | పేజీలు : 8 | E-mail:vajrabharathi@gmail.com






## ఏపీలో స్మార్ట్ సిటీలు.. రష్యాలో మంత్రి లోకేష్ కీలక భేటీ

- సెయింట్ పీటర్స్‌బర్గ్ ప్రభుత్వ అధికారితో మంత్రి లోకేష్ భేటీ
- సేఫ్ అండ్ స్మార్ట్ సిటీల ఏర్పాటుపై కీలక చర్చలు
- డిజిటల్ విద్య, మౌలిక సదుపాయాలపై ప్రధానంగా దృష్టి
- ఉమ్మడి వర్కింగ్ గ్రూప్ ఏర్పాటుకు ఇరుపక్షాల నిర్ణయం

2లో

## ఆంధ్రా రొయ్య.. ప్రపంచస్థాయికి వెళ్లాలి



- బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు వెల్లడి
- అమరావతి నుంచి నెల్లూరు వరకు ఆక్వా కారిడార్ అభివృద్ధికి ప్రణాళిక
- భారత సముద్ర ఆహార ఎగుమతుల్లో ఏపీ వాటా 38 శాతం అని వెల్లడి
- ఆక్వా రంగ అభివృద్ధికి కేంద్రానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ
- 'ఆంధ్రా ష్రింప్.. ఇండియా సీ-ఫుడ్' అనే బ్రాండ్ స్థాపించాలని పిలుపు

భవిష్యత్ అంతా బ్లూ ఎకానమీదేనని, భారతదేశ బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో ఆక్వా రంగం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం

## డీఎస్సీపై ప్రభుత్వం ఫుల్ క్లారిటీ.. హారిజాంటల్ రిజర్వేషన్‌పై సుదీర్ఘ వివరణ

- డీఎస్సీ నియామకాల్లో హారిజాంటల్ రిజర్వేషన్ పై ప్రభుత్వ సమగ్ర వివరణ
- జీవో 77 ప్రకారమే పోస్టుల భర్తీ, సుప్రీంకోర్టు ఆదేశాల అమలు అని వెల్లడి
- వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ల మధ్య తేడాను ఉదాహరణలతో స్పష్టం చేసిన అధికారులు
- స్పోర్ట్స్ కోటా, దివ్యాంగుల కోటా ఎంపికలు నిబంధనల ప్రకారమే జరిగాయని వెల్లడి
- కాల్ లెటర్ వస్తే ఉద్యోగం వచ్చినట్లు కాదు, అది కేవలం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసమేనని స్పష్టీకరణ

## కాంగ్రెస్ నిర్లక్ష్యంతో ప్రమాదంలో తెలంగాణ నీటి హక్కులు



- ఎత్తిపోతల పంపులపై నిర్లక్ష్యం.. ప్రాజెక్టుల నిర్వహణలో వైఫల్యం
- కృష్ణా జలాల వినియోగంలో
- తెలంగాణ 25 శాతానికే పరిమితం
- రైతు డిస్కమ్ ప్రతిపాదనను వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

2లో



## ఎస్‌యూ--57 జెట్‌ను జట్టుగా తయారుచేద్దాం!

- అత్యాధునిక ఐదోతరం స్టెల్త్ విమానం తయారీపై భారత్‌కు పుతిన్ భారీ ఆఫర్
- సంయుక్తంగా దేశీయంగా ఉత్పత్తి చేద్దామని ప్రతిపాదన
- భారత వైమానికదళం బలోపేతానికి కృషిచేస్తామని ప్రతిన



## ప్రతి ఒక్కరూ అమ్మ పేరిట ఒక మొక్క నాటాలి

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేళ పవన్ కల్యాణ్ పిలుపు
- మూలపాడులోని బటర్ ఫ్లై పార్కులో తెల్ల పొనికి మొక్కను నాటిన పవన్
- తన తల్లి అంజనా దేవికి అంకితం ఇస్తూ మొక్క నాటిన వైనం
- 2.5 కోట్ల సీడ్ బాల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

పపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఒక వినూత్నమైన, అర్థవంతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అటు పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ఇస్తూనే... ఇటు ఒక భావోద్వేగపూరితమైన వ్యక్తిగత స్పర్శతో ఆయన తీసుకున్న నిర్ణయం ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఎన్టీఆర్ జిల్లాలోని మూలపాడు 'బటర్ ఫ్లై పార్క్' (సీతాకోకచిలుకల పార్క్)ను సందర్శించిన పవన్ కళ్యాణ్... అక్కడ ఎంతో అరుదైన, సాంస్కృతిక ప్రాధాన్యత కలిగిన 'తెల్ల పొనికి' మొక్కను నాటారు. ప్రపంచప్రసిద్ధి చెందిన కొండపల్లి బొమ్మల తయారీకి ఈ తెల్ల పొనికి కర్రనే ఉపయోగిస్తారు.

# కేసీఆర్ చర్చకు అసెంబ్లీకి రా..

## పాలమూరు ప్రాజెక్టులపై కేసీఆర్‌ను నిలదీసిన సీఎం



- రూ.8 వేల కోట్లతో జిల్లాలో అభివృద్ధి పనులు: రేవంత్
- పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనపై చర్చకు సవాల్
- 2034 వరకు కాంగ్రెస్‌దే అధికారం.. 'ఔర్ ఏక్ బార్ కాంగ్రెస్ సర్కార్' నినాదం
- పాలమూరు ప్రాజెక్టుల పూర్తి కోసం సీఎం రేవంత్ ప్రత్యేక కార్యాచరణ
- గూడెందొడ్డిలో 15 టీఎంసీల నీటి నిల్వకు కర్ణాటకతో చర్చలు
- బీఆర్ఎస్ హయాంలో ఇరిగేషన్ రంగం దెబ్బతిందన్న ఉత్తమ్
- ధాన్య సేకరణలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్: మంత్రి ఉత్తమ్

జడ్చర్లలో నిర్వహించిన 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పాలమూరు బిడ్డగా గత రెండు రోజులుగా జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించానని తెలిపిన ఆయన, వలసల కష్టాలు, ఆత్మహత్యల నష్టాలు అనుభవించిన ఈ గడ్డపై గతంలో కేసీఆర్‌కు ఇక్కడ ఊరు లేకపోయినా, పార్లమెంటులో నోరు లేకపోయినా రాజకీయ వలస వచ్చాడని, అయినప్పటికీ ఇక్కడి ప్రజలు ఆయన్ను గుండెల్లో పెట్టుకున్నారని గుర్తుచేశారు. ఒక తల్లిగా ఇక ఏ తల్లికి గుండెకోత ఉండొద్దనే ఉద్దేశంతోనే సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని, కానీ కేసీఆర్ మేకవన్నె పులి అని గుర్తించక ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను రెండుసార్లు ఆయన చేతిలో పెడితే.. పదేళ్ల పాలనలో పాలమూరు జిల్లాలోని ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదని సీఎం మండిపడ్డారు. పాలమూరులో గెలిపించినందుకు ఇక్కడి ప్రాజెక్టులు పూర్తి చేయకుండా పారిపోయి గజ్వేల్‌లో పోటీ చేసిన కేసీఆర్ పాలమూరు ద్రోహినా? లేక ఇక్కడే పుట్టి పెరిగిన నేను ద్రోహినా? అని నిలదీశారు. పదేళ్లలో కాళేశ్వరం కోసం లక్ష కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్, ఉద్దండపూర్ మునిగిపోతుంటే నిర్వాసితుల కోసం రూ. 800 కోట్లు ఇవ్వలేదని, పైగా

- మిగతా 2వ పేజీలో

## మారుదాం... మార్చుదాం..!

- ఇదే నా రాజకీయ ఉద్యమ నినాదం
- నేటి నుంచి సరికొత్త రాజకీయయాత్ర ఆరంభిస్తున్నా
- తమిళనాడు బీజేపీ మాజీ చీఫ్ అన్నామలై ప్రకటన
- పార్టీకి గుడ్‌బై; రాజీనామా ఆమోదం

2లో



## తమిళనాడులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే అరెస్ట్..

- హైదరాబాద్ గండిపేట పరిధిలో భూ కబ్జా కేసు
- తమిళనాడు కాంచీపురంలో బొల్లా బ్రహ్మనాయుడు అరెస్ట్
- కోర్టులో ప్రవేశ పెట్టేందుకు హైదరాబాద్ పోలీసుల ఏర్పాట్లు



2లో



## ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా సైకిల్ యాత్ర

**కోటనందూరు జూన్ 5 వజ్రభారతి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, కే ఏ మల్లవరం గ్రామంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గాడి రాజబాబు ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశాలతో ఈరోజు పర్యావరణ దినోత్సవ సందర్భంగా సైకిల్ యాత్ర చేశామని, మోటారు వాహనాలను, మోటార్ సైకిల్ ను ఉపయోగించి ప్రయాణాలు చేయడం వలన పర్యావరణం దెబ్బతింటుందని, అందుకు ఈ- సైకిళ్ళు ని ఉపయోగిస్తే పెట్రోల్ డీజిల్ కూడా ఆదా అవుతుందని తద్వారా అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కై....

**జగ్జజీవన్ సమైక్య ఆధ్వర్యంలో మొక్కలు నాటిన కొప్పాక జవహర్.**



**తాళ్లపూడి, వజ్ర భారతి జూన్ 5:** పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామంలో జగ్జజీవన్ సమైక్య ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కమిటీ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ కొప్పాక జవహర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మాదిగ సామాజిక భవనం వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమం లో కమిటీ చైర్మన్ డా జె వి ప్రమోద్, ఉపాధ్యక్షులు కొల్లి చినబాబు, సెక్రటరీ కొడమంచిలి విమల్ పాల్గొన్నారు.

## ఆధునిక సాగు పద్ధతులపై అవగాహనకు అంతర్ రాష్ట్ర రైతు విజ్ఞాన యాత్ర

**జెండా ఊపి ప్రారంభించిన ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు**



**జగ్గంపేట,వజ్రభారతి,ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, జూన్, 05:-** రైతులకు ఆధునిక వ్యవసాయ విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు ఆత్మ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన అంతర్ రాష్ట్ర రైతు విజ్ఞాన యాత్ర విజయవంతంగా జరిగింది. జగ్గంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి. శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ యాత్రను జగ్గంపేట వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు జెండా ఊపి ప్రారంభించారు. ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు ఆధ్వర్యంలో జగ్గంపేట, గండేపల్లి, ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాలకు చెందిన బీఎఫ్ఈసీ సభ్యులు, ఆసక్తిగల 35 మంది రైతులు ప్రత్యేక బస్సులో డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ, వెంకటరామన్నగూడెంకు చేరుకొని రైతు విజ్ఞాన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన వ్యవసాయ సాంకేతిక స్టాల్స్‌ను రైతులు సందర్శించారు. ఆధునిక సాగు పద్ధతులు, నూతన వంగడాలు, యాంత్రీకరణ, ఉద్యాన పంటల్లో అధిక దిగుబడుల సాధన, చీడపీడల నివారణ వంటి అంశాలపై నిపుణుల నుంచి అవగాహన పొందారు. రైతు సదస్సులో శాస్త్రవేత్తలు అందించిన సూచనలు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని రైతులు తెలిపారు. క్షేత్రస్థాయి అనుభవాలను పరస్పరం పంచుకుంటూ నూతన సాగు విధానాలను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ విజ్ఞాన యాత్రలో నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ వైభోగుల కొండబాబు యాదవ్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు పాల్గొని రైతులకు మార్గదర్శనం చేశారు. ఇలాంటి విజ్ఞాన యాత్రల ద్వారా రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన పెరిగి వ్యవసాయ రంగ అభివృద్ధికి దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

# అల్లిపూడి కేజీబీవీలో "నెట్ - జీరో హెల్త్ క్యాంపస్ సంకల్పం"





**కోటనందూరు,జూన్ 05, వజ్రభారతి:** కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, అల్లిపూడి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో నెట్ జీరో హెల్త్ క్యాంపస్ సంకల్పం అనే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తుని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు అంకంరెడ్డి బుల్లిబాబు, అంకంరెడ్డి గోపి, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది శివరామకృష్ణ, వెంకటరాజు, శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణము ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమం ఏర్పాటు చేసిందని తెలియజేశారు. సౌర విద్యుత్తు వ్యవస్థల ఏర్పాటు కంపోస్టింగ్ యూనిట్ స్థాపన వర్షపు నీటి సంరక్షణ గుంతలు నిర్మాణం అనంత అరణ్య నమూనాలతో అధిక సాంద్రతతో మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలియజేశారు. అలాగే ఈ చర్యల ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించడంతోపాటు పచ్చదనం పెంపొందించడం జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడం సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు దోహదపడుతుందని తెలియజేశారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పచ్చని వాతావం ఇహిత విద్యా వాతావరణాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అందుకు మన అందరి సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం గుంతలు తీసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నెట్ జీరో హార్ట్ ఫుల్ నెస్ కో ఆర్డినేటర్లు కే రమ్య స్వప్నిక, బాల భారతి దేవి, కెవిఎస్ నిరంజన్ మరియు కేజీబీవీ ప్రిన్సిపాల్ జి రాజేశ్వరి, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర ప్రారంభోత్సవ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష

**పుట్టపర్తి,వజ్ర భారతి (సత్యసాయి జిల్లా ప్రతినిధి)జూన్ 05:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "యోగాంధ్ర" కార్యక్రమాన్ని,ఈ నెల 7 న ఉదయం లేపాక్షిలోని శ్రీ వీరభద్రస్వామి దేవాలయం ముందు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లపై,శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ లేపాక్షిలోని కార్యక్రమ ప్రాంగణాన్ని స్వయంగా పరిశీలించారు. యోగాంధ్ర ప్రారంభోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి,సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. యోగాంధ్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు,వివిధ శాఖల సిబ్బంది,స్థానిక ప్రజలు, విద్యార్థులు,యువత,మహిళా సంఘాల సభ్యులు,యోగా సాధకులు,శిక్షణ పొందిన యోగా మాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి



అసౌకర్యం కలగకుండా వేదిక నిర్మాణం, కూర్చోవడానికి ఏర్పాట్లు, తాగునీరు,పారిశుద్ధ్యం,వైద్య సేవలు,విద్యుత్ సౌకర్యాలు, పార్కింగ్,ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. అలాగే కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని,యోగా యొక్క ప్రాముఖ్యతను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి అధిక సంఖ్యలో ప్రజల భాగస్వామ్యాన్ని నిర్ధారించాలని ఆదేశించారు. లేపాక్షి చారిత్రక,సాంస్కృతిక ప్రాధాన్యతకు తగిన విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక,శాఖల వారీ బాధ్యతలు, ప్రజల రాకపోకలు,భద్రతా చర్యలు,యోగా ప్రదర్శనలు,శిక్షణ పొందిన యోగా మాస్టర్ల సమన్వయం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. జూన్ 7న నిర్వహించనున్న యోగాంధ్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజలు,యువత, మహిళలు,విద్యార్థులు, యోగా ఆసక్తి గల ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి,డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్,ఎంపీడిఓ,తహసీల్దార్ లేపాక్షి,గ్రామ కార్యదర్శి ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రుచికరమైన పోషకాలతో కూడిన ఆహారం అందించడమే లక్ష్యం

**ఎంఈఓలు ప్రవీణ, రమా వెంకటేశ్వర్ల గౌడ్**



**తుగ్గలి జూన్ 5 (వజ్రభారతి న్యూస్) :** తుగ్గలి మండల కేంద్రంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడమే ముఖ్య ఉద్దేశమని విద్యాశాఖ అధికారులు ప్రవీణ ,రమా వెంకటేశ్వర్లు గౌడ్, తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం వర్కర్లకు శుక్రవారం తుగ్గలి లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు ప్రవీణ, రమా వెంకటేశ్వర్లు గౌడ్, ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణలో వారు మాట్లాడుతూ సోమవారం నుండి శనివారం వరకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారాన్ని తయారుచేసి విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. వంటశాలలు, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ఆహారం తయారీలో నాణ్యత పాటించాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారులు ప్రవీణ, రమా వెంకటేశ్వర్లు గౌడ్, మాట్లాడుతూ ఫ్లోరిఫైడ్ బియ్యం ప్రాధాన్యతను వివరించారు వీటిని కడగరాదని అందులోని పోషకాలు నశిస్తాయని తెలిపారు. వారంలో మూడు రోజులు అందిస్తున్న చిక్కీలు రక్తహీనత తగ్గించి ఎదుగుదలకు దోహదపడతాయని బెల్లం చోడి జావా శక్తిని ఇస్తుందని చెప్పారు ప్రతి విద్యార్థి తప్పనిసరిగా మధ్యాహ్న భోజనం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని వర్కర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్లు ,వర్కర్లు పాల్గొన్నారు

## మాజీ మంత్రి యనమల దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



**కోటనందూరు,జూన్ 05, వజ్రభారతి :** మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు విజయలక్ష్మి దంపతుల వివాహ వార్షిక వేడుక నిరాడంబరంగా జరిగింది. కాకినాడ జిల్లా తుని మండలం తేటగుంట క్యాంప్ కార్యాలయంలో యనమల దంపతులు మ్యారేజ్ డే కేక్ ను కట్ చేసారు. అనంతరం తొండంగి మండలం ఏవీ నగరంలోని శ్రీశ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంను సీనియర్ నేత యనమల నాగేశ్వరరావు తో కలిసి సందర్శించారు. శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న యనమల దంపతులు విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ

**నవచేతన కార్యక్రమం ద్వారా చిన్నారుల అభివృద్ధి లోపాలను ముందస్తుగా గుర్తించాలి**



**వజ్ర భారతి,కుక్కునూరు, జూన్ 5:** ఐసిడిఎస్ కుక్కునూరు ప్రాజెక్టు ఆధ్వర్యంలో కుక్కునూరు కేజీబీవీ పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు నవచేతన కార్యక్రమంపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జూన్ 5, 6 తేదీల్లో జరుగుతున్న ఈ శిక్షణలో చిన్నారుల ప్రారంభ బాల్యాభివృద్ధి, పోషణ సంరక్షణ మరియు నవచేతన స్క్రీనింగ్ విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ అనంతలక్ష్మి మాట్లాడుతూ 0 నుండి 6 సంవత్సరాల వయస్సు పిల్లల సమగ్ర అభివృద్ధిలో అంగన్‌వాడీ కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. పిల్లల మెదడు ఎదుగుదలలో 80 శాతం మొదటి మూడు సంవత్సరాల్లో, 90 శాతం వరకు ఆరు సంవత్సరాల లోపే పూర్తవుతుందని పేర్కొన్నారు. పిల్లల ఆరోగ్యం, పోషణ, భద్రత, ప్రారంభ అభ్యసన మరియు స్పందనాత్మక సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కుక్కునూరు పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ అనిషా మాట్లాడుతూ నవచేతన కార్యక్రమం ద్వారా మొబైల్ ఆధారిత డిజిటల్ సాధనం సహాయంతో 0--6 సంవత్సరాల పిల్లల్లో అభివృద్ధి లోపాలను ముందస్తుగా గుర్తించవచ్చని తెలిపారు. స్థూల చలనం, సూక్ష్మ చలనం, భాషా వికాసం, జ్ఞాన వికాసం మరియు సామాజిక-భావోద్వేగ అభివృద్ధి అనే ఐదు ప్రధాన విభాగాల్లో పిల్లలను స్క్రీనింగ్ చేయడం ద్వారా అవసరమైన వారికి సకాలంలో వైద్య సేవలు అందించవచ్చని వివరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రుక్మిణి పాల్గొని అంగన్‌వాడీ కార్యకర్తలకు నవచేతన యాప్ వినియోగం, స్క్రీనింగ్ విధానాలు మరియు పిల్లల అభివృద్ధి సూచికలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కుక్కునూరు ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పచ్చదనమే ప్రగతికి మూలం

**మాతృమూర్తి పేరట మొక్కలు నాటిన అధికారులు, బీజేపీ పత్తికొండ నియోజకవర్గం ఇంచార్జ్ తుగ్గలి నవీన్ రెడ్డి**

**తుగ్గలి జూన్ 05 (వజ్ర భారతి న్యూస్):** పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని అని తహసీల్దార్ ఎస్.రవి,ఎసై పి. నరేష్,ఎంఎవో సిహెచ్ సురేష్ బాబు యాదవ్, బిజెపి ఆలూరు, పత్తికొండ ఇంచార్జ్ తుగ్గలి నవీన్ రెడ్డి అన్నారు. శుక్రవారం తుగ్గలి పోలీస్ స్టేషన్ ఆవరణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాతృమూర్తి పేరిట ఒక మొక్క వారు నాటారు.అధికారులు, బీజేపీ నేతలు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి కర్తవ్యం అన్నారు.భూమాతను పచ్చదనంతో నింపేందుకు మీ వంతు సహకారాన్ని అందించండి అని వారు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,టీచర్ రామాంజనేయులు, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మన్న, మాజీ బిజెపి మండల అధ్యక్షులు ఎద్దులదొడ్డి లక్ష్మణ స్వామి, బిజెపి నేతలు రాంపల్లి రంగయ్య,మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ దినోత్సవం సందర్బంగా మొక్కలు ఎమ్మిగనూరులో మొక్కలు నాటిన బీజేపీ పార్టీ నాయకులు...



**ఎమ్మిగనూరు జూన్ 5, వజ్రభారతి (కర్నూల్ జిల్లా ఇంచార్జి పద్మావతి ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా దేశ ప్రధానమంత్రి వర్యులు నరేంద్ర మోదీ అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని రాష్ట్ర పార్టీ మరియు జిల్లా పార్టీ ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు వాల్మీకి దయాసాగర్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణం గాయత్రి దేవాలయం ప్రాంగణంలో మొక్కలు నాటడం నాటారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శివదాసు, పట్టణ మహిళా నాయకురాలు మాధవి , జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పద్మావతి, పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు బాలాజీ , ఎస్ఎమ్టీ కాలనీ మల్లి , గాంధీనగర్ అయ్యా తదితరులు పాల్గొన్నారు.

# కనపడుట లేదు...



**వజ్రభారతి జూన్ 5, ( జిల్లా ఇంచార్జి పద్మావతి )** : వీరమ్మ వయసు 32 సంవత్సరాలు అనే మహిళా పెళ్లి అయి భర్త, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు.రాయచూర్ దగ్గర ఉన్న ఓసూర్‌కు చెందినవారు. ఈమె తిరుపతికి వెళ్తుండగా తప్పిపోయారు. గత వారం రోజులుగా కనిపించడం లేదు. ఎవరికైనా ఈమె కనిపిస్తే, దయచేసి ఈ క్రింది నంబర్‌లకు కాల్ చేసి తెలపగలరని

1. 8123672142
2. 9381965645 పోలీస్ వారు మరియు, కుటుంబ సభ్యులు ౘ బంధుమిత్రులు కోరారు.

# తహసిల్దారుగా పదోన్నతి పొందిన కార్తీక్‌కు ఘన సన్మానం

**కడప జిల్లా, వజ్రభారతి ఇంచార్జ్ :** బ్రహ్మంగారి మఠం, జూన్ 5: తహసిల్దారుగా పదోన్నతి పొందిన కార్తీక్‌ను శుక్రవారం బ్రహ్మంగారిమఠం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొందడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్తీక్ మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.కార్తీక్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ నాయకులు, కార్యకర్తలు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సాంబశివారెడ్డి, నాయకులు పూజా శివ యాదవ్, సుధాకర్, గంగరాజు, రమణారెడ్డి, జయన్న, సూర్యనారాయణ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



# జూన్ 9 ధర్నాను జయప్రదం చేయాలి

## సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఆర్ లింగరాజు..

## సిపిఎం ఆధ్వర్యంలో ఇంజరంలో విస్తృత స్థాయి సమావేశం..



**పోలవరం జూన్ 5( (వజ్ర భారతి):** పోలవరం మండలం వింజరం గ్రామంలో నిర్వహించిన సిపిఎం విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి ఆర్. లింగరాజు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల భారం వల్ల సామాన్య ప్రజల జీవనం దుర్భరంగా మారిందని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ, ప్రజలపై పన్నుల భారం మోపుతోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, రైతులు, కార్మికులు, గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో జూన్ 9న నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని ప్రజలు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆర్. లింగరాజు పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ ఎల్‌టీఆర్ చట్టం, అటవీ హక్కుల చట్టాల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని ఖండిస్తున్నామని అయన అన్నారు. ఆదివాసీల భూమి, అటవీ హక్కులను పరిరక్షించేందుకు రూపొందించిన ఎల్‌టీఆర్ చట్టం, అటవీ హక్కుల చట్టం (ఎఫ్ ఆర్ ఏ -2006)లను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించా రు. షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీ భూములు గిరిజనేతరుల చేతుల్లోకి వెళ్లకుండా నిరోధించేందుకు తీసుకొచ్చిన 1బై70 చట్టాన్ని కఠినంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.బీజేపీ ప్రభుత్వం అనేక ప్రాంతాల్లో చట్ట ఉల్లంఘనలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అక్రమ భూకబ్జాలు, భూముల బదలాయింపులు, ఆదివాసీలను వారి సంప్రదాయ భూముల నుంచి దూరం చేసే చర్యలు పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.అటవీ హక్కుల చట్టం ప్రకారం వ్యక్తిగత, సామూహిక హక్కులను గుర్తించి పట్టాలు ఇవ్వాల్సి ఉండగా, వేలాది దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లో ఉండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. అటవీ సంపదపై ఆదివాసీల హక్కులను గౌరవిం చకుండా అధికార యంత్రాంగం వ్యవహరించడం వల్ల గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆదివాసీల భూమి, అటవీ, జీవన హక్కులను పరిరక్షించేందుకు ఎల్‌టీఆర్ చట్టం, అటవీ హక్కుల చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలను వెంటనే పరిష్కరించాలని, అర్హులైన ప్రతి ఆదివాసీ కుటుంబానికి హక్కుల పట్టాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం సిపిఎం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.జులై 3,4,5తేదీలలో ఏలూరులో జరిగేఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏ ఐ కె ఎస్ )రాష్ట్ర 23వ మహాసభల విజయవంతం కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలనీ సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల నాయకులు మడివి చలపతిరావు, గోకూరి పాండవులు, తాటి శాంతి, దర్ముల లక్ష్మి,డి సుబ్బయమ్మ,ఎం రాంబాబు, జి రామకృష్ణ, ఎం వీరాయమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# జాతీయ రహదారిపై నడవడం ప్రమాదకరం



## వాకర్స్‌కు పోలీసుల అవగాహన

**కడప జిల్లా, వజ్రభారతి ఇంచార్జ్ :** మైదుకూరు, జూన్ 5: కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, మైదుకూరు డీఎస్పీ జి. రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూరు పట్టణంలోని జాతీయ రహదారి-40పై నడక సాగిస్తున్న వాకర్స్‌కు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు జాతీయ రహదారిపై నడవడం అత్యంత ప్రమాదకరమని, వేగంగా దూసుకెళ్లే వాహనాల కారణంగా ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని వివరించారు. వాకర్స్ తమ భద్రత దృష్ట్యా జాతీయ రహదారులను కాకుండా పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు లేదా ఇతర సురక్షిత ప్రదేశాల్లో నడక చేయాలని సూచించారు.అలాగే రహదారులపై నడిచే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రాత్రి వేళల్లో ప్రతిబింబించే దుస్తులు లేదా లైట్లు ఉపయోగించడం మంచిదని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.ఈ అవగాహన కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజలు మరియు వాకర్స్ పాల్గొన్నారు.

# బద్వేల్ కూటమి నేతల్లో వర్గ విభేదాలు బహిర్గతం




అధికారుల తీరుపై జనసేన, బీజేపీ ఆగ్రహం

**కడప జిల్లా, వజ్రభారతి ఇంచార్జ్ :** బద్వేల్, జూన్ 5: కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో కూటమి పార్టీల మధ్య విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ సమస్యల పరిష్కారం కోసం కడప డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలో నిర్వహించిన సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రాజకీయంగా చర్చనీయాం శంగా మారింది.ఈ కార్యక్రమానికి కూటమిలో భాగస్వాములైన బీజేపీ, జనసేన పార్టీల నాయకులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఒక నెల ఒక నియోజకవర్గం, నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవో తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నప్పటికీ తమను పరిగణనలోకి తీసుకోకపోవడంపై జనసేన, బీజేపీ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.బద్వేల్ నియోజకవర్గంలో అధికారులకు కేవలం తెలుగుదేశం పార్టీ నాయకులే కనిపిస్తున్నారా? కూటమిలోని మిగతా పార్టీల నేతల అవసరం లేదా? అంటూ వారు ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించే సమయంలో కూటమిలోని అన్ని పార్టీలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, లేకపోతే కూటమి సమన్వయంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు.కూటమి పార్టీల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపి స్తోందని రాజకీయ వర్గాలు చర్చించుకుం టుండగా, ఈ వివాదంపై సంబంధిత అధికారులు గాని తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంకా అధికారికంగా స్పందించలేదు.



# అగ్నివీర్‌కు ఎంపికైన విద్యార్థి రాకేష్ ని అభినందించిన ఉపాధ్యాయులు

## జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ ఆగస్టీన్ పిఈటి చందు నాయక్

**తుగ్గలి జూన్ 5 (వజ్రభారతి న్యూస్):** తుగ్గలి మండల కేంద్రంలోని బోలా మురళీకృష్ణ శివమ్మ దంపతుల కుమారుడు రాకేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి రాకేష్ భారత సైన్యంలో అగ్నివీర్ ఎంపికలో విజయం సాధించిన సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ ఆగస్టీన్ మరియు పీఈటీ చందు నాయక్ రాకేష్ ను అభినందించారు.ఈ సందర్భంగా వారు రాకేష్‌కు అభినందనలు తెలియజేస్తూ, ఆయన సాధించిన విజయం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. క్రమశిక్షణ, కఠోర శ్రమ, పట్టుదలతో లక్ష్యాన్ని సాధించిన రాకేష్ ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. భవిష్యత్తులో భారత సైన్యంలో ఉత్తమ సేవలు అందించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొని రాకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# రాజవొమ్మంగి తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ



**రాజవొమ్మంగి, వజ్ర భారతి, జూన్ 05. కేవీడీ ప్రభాస్ :** రాజవొమ్మంగి మండల నూతన తహసీల్దార్ ఎస్.స్వామి శుక్రవారం నాడు బాధ్యతలు చేపట్టారు. రంపచోడవరం ఐటీడీఏ ఈగల్ సెల్ డిప్యూటీ తహసీల్దార్ పనిచేసిన ఆయన తహసీల్దార్గా పదోన్నతి పొంది రాజవొమ్మంగికి బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఇప్పటి వరకు రాజవొమ్మంగి తహసీల్దార్గా విధులు నిర్వహించిన ఏ. సత్యనారాయణను రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డీఏఓగా బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించి సేవలను కొనియాడారు. మండల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానని ఎస్. స్వామి తెలిపారు. అనంతరం వాల్మీకి సంఘ నాయకులు నూతన, బదిలీ అయిన తహసీల్దారులను పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## తహశీల్దారు కార్తీక్‌ను సన్మానించిన టీడీపీ నాయకులు

**కడప జిల్లా, వజ్రభారతి ఇంచార్జ్**

బ్రహ్మంగారిమఠం, జూన్ 5: బ్రహ్మంగారిమఠం మండలానికి నూతన తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన కార్తీక్‌ను మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి, ఎస్.ఆర్. శ్రీనివాసులు రెడ్డి దుశ్శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గతంలో బ్రహ్మంగారిమఠం తహశీల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహశీల్దారుగా సమర్థవంతంగా విధులు నిర్వహించిన కార్తీక్‌కు ప్రభుత్వం అదే కార్యాలయంలో శాశ్వత తహశీల్దారుగా బాధ్యతలు అప్పగించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. తనపై చూపిన అభిమానానికి తహసీల్దార్ కార్తీక్ కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ప్రజలకు పారదర్శకంగా సేవలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్. నరసింహారెడ్డి, ఆదిబోయి గురయ్య, జి. వెంకటరామిరెడ్డి (చిన్న), మల్లె బాలకృష్ణ, రెడ్లదిన్నె సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తరాలకు మనం ఇచ్చే ఆస్తి పర్యావరణం

భవిష్యత్తరాలకు మనం ఇచ్చే ఆస్తి పర్యావరణం

ఇంధన పొదుపు పాటించాలని ఎమ్మెల్యే పిలుపు

మున్సిపల్ సిబ్బందికి సైకిళ్ళు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**తణుకు, వజ్రభారతి, జూన్ 05:** భవిష్యత్తు తరాలకు మనం ఇచ్చే పెద్ద ఆస్తి



పర్యావరణం మాత్రమే అని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం తణుకులోని పలు ప్రాంతాల్లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ గాలి, నీరు, నేలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో మార్పులు చేసుకోవలసిన ఆవశ్యకత ఉందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన నా దేశం నా బాధ్యత పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ భగస్వాములు కావాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఎండ వద్ద ఒక్కో మొక్కను నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యతను తీసుకోవాలని సూచించారు. వాతావరణంలో అనేక మార్పులు వస్తున్నాయని ముఖ్యంగా అత్యధికంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు వర్షాకాలంలో అధిక వర్షాలు, వరదలు, తుఫానులు వాతావరణంలో వస్తున్న మార్పులకు సంకేతాలు అని అన్నారు. వాతావరణ సమతుల్యం సాధించే విధంగా ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. పశ్చిమ ఆసియాలో నెలకొన్న యుద్ధ ప్రభావంతో ప్రతి ఒక్కరూ ఇంధనం పొదుపు పాటించాలని కోరారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా ప్రతి శుక్రవారం ఇంధనం వాహనాలు వినియోగించకుండా కేవలం సైకిళ్లు లేదా ఇతర ప్రత్యామ్నాయ వాహనాలను మాత్రమే తమ విధులు నిర్వర్తించుకోవాలని కోరారు. అనంతరం ఇంధనం పొదుపులో భాగంగా మున్సిపల్ సిబ్బందికి సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ సత్యసాయి జిల్లాలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

## జిల్లా వ్యాప్తంగా భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమం.. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి




**పుట్టపర్తి, వజ్ర భారతి (సత్యసాయి జిల్లా ప్రతినిధి) జూన్ 5:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లాలో భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. పుట్టపర్తి హెడ్‌క్వార్టర్స్ పరిధిలోని ఎద్దులకొండ వద్ద నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు కలిసి సుమారు 500 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా 350 నుండి 400 మొక్కలను నాటారు. జిల్లా వ్యాప్తంగా 159 ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టి, నర్సరీల నుండి దాదాపు 40,000 మొక్కలను తరలించి నాటడం జరిగింది. ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో 10,000 పండ్ల, ఇతర మొక్కలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. సామాజిక వన విభాగం ఆధ్వర్యంలో జిల్లాలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు 40,000 సీడ్ బాల్స్ (విత్తన బంతులను) ఎద్దులకొండ పరిసర ప్రాంతాల్లో విస్తరించడం జరిగింది. రాష్ట్రంలో 2047 నాటికి భౌగోళిక విస్తీర్ణంలో 50 శాతం పచ్చదనాన్ని పెంపొందించాలనే లక్ష్య సాధనలో, భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కల నాటకం, సంరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో 2030



నాటికి 33 శాతం పచ్చదనాన్ని సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఆ లక్ష్య సాధనకు ప్రజలందరూ సహకరించాలని, సామాజిక వన విభాగం డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ జి.శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం సామాజిక వన విభాగం నర్సరీలలో 17 లక్షల మొక్కలు ప్రజలకు పంపిణీ చేయుటకు సిద్ధంగా ఉన్నాయని, వాటిని వినియోగించుకొని శ్రీ సత్యసాయి జిల్లాను హరిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. జిల్లాలో పచ్చదనా న్ని మరింత పెంపొందించేందుకు వీబీజీ (వీబీజీ రామ్ జి ) పథకం ద్వారా సుమారు 60 లక్షల మొక్కలను పెంచే కార్యక్రమం అమలు చేస్తున్నట్లు తెలిపారు. "ప్రతి ఇంటికి ఒక చెట్టు" బ్లాక్ ప్లాంటేషన్లు, అవెన్యూ ప్లాంటేషన్లు ఇతర హరిత కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా సామాజిక వన విభాగం ఆధ్వర్యంలో 5 లక్షల సీడ్ బాల్స్ తయారీ లక్ష్యంగా కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. ఇందులో వేప, వెదురు, రేల, చింత, శ్రీగంధం, రేగు, వెలగ, మారేడు, సీతాఫలం, ఉసిరి, మేడి, జువ్వి, రావి, మర్రి, నేరేడు తదితర వృక్ష జాతుల విత్తనాలతో సీడ్ బాల్స్ తయారు చేస్తున్నట్లు పేర్కొన్నారు. "వృక్షో రక్షతి రక్షితః – చెట్లను రక్షిస్తే చెట్లు మనలను రక్షిస్తాయి" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే పల్లె సింధూర పెర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డిఎఫ్ఓ చక్రపాని, డివిజన్ అటవీ అధికారి శ్రీనివాసులు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డిడబ్ల్యుఎంఎ పిడి విజయ్ ప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అటవీశాఖ అధికారి ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం..

**ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన అధికారులు నాయకులు..**

**సీడ్ బాల్స్ తయారీ, ఉపయోగాలను అధికారులకు నాయకులకు వివరించిన అటవీ క్షేత్రస్థాయి అధికారి ఎస్కే వలి..**



**పోలవరం జూన్ 5( వజ్ర భారతి):** పోలవరం మండలం స్థానిక అటవీ శాఖ కార్యాలయం వద్ద మండల అటవీ క్షేత్రస్థాయి అధికారి ఎస్కే వలి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఆవరణలో 2.5 కోట్ల సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్, ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు,



ఎంఈఓ ఎల్ సత్యనారాయణ, టిడిపి మండల అధ్యక్షులు మంగిన కొండ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సీడ్ బాల్స్ తయారీని సందర్శించారు. సందర్శించిన నాయకులకు అధికారులకు సీడ్ బాల్స్ తయారీ విధానం వాటి ఉపయోగాలను అధికారులకు నాయకులకు అటవీ క్షేత్రస్థాయి అధికారి ఎస్కే వలి వివరించారు. ఈ సందర్భంగా ఎస్కే వలి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని అని అన్నారు . పర్యావరణ పరిరక్షణ కోసం, అడవుల విస్తీర్ణాన్ని పెంచే లక్ష్యంతో తలపెట్టిన సీడ్ బాల్స్ (విత్తన బంతులు) తయారీ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.. పచ్చదనమే ప్రగతికి మూలమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వాటిని పెంచడంతో పాటు అడవులను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. భూమినీ పచ్చదనంతో నింపేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ మండల అధ్యక్షులు కోడి శ్రీనివాస్, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వెంకటేశ్వరరావు, అటవీశాఖ అధికారులు, సిబ్బంది, బిజెపి నాయకులు కరిబండి నాగరాజు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంధనం పొదుపే భవిష్యత్తుకు మేలుకొలుపు: జగ్గంపేటలో భారీ సైకిల్ ర్యాలీ

**పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్**



**జగ్గంపేట, వజ్రభారతి, ప్రతినిధి, జూన్, 05:-** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగ్గంపేటలో పర్యావరణ పరిరక్షణ సందేశంతో భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నేతృత్వంలో రావులమ్మ నగర్‌లోని టీడీపీ కార్యాలయం నుండి గండేపల్లి మండలం జెడ్.రాగంపేట ప్రభుత్వ ఆసుపత్రి వరకు ఈ ర్యాలీ కొనసాగింది. దారి పొడవునా మహిళలు మంగళహారతులతో నాయకులకు ఘన స్వాగతం పలికారు. "ఇంధనం పొదుపే దేశానికి మేలు", "సైకిల్ తొక్కుదాం.. భూమిని కాపాడుదాం", "ప్లాస్టిక్ వద్దు.. పచ్చదనం ముద్దు" అనే నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నాయకులు, కార్యకర్తలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి కర్తవ్యమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఇంధన పొదుపు, పచ్చదనం పెంపుపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని సూచించారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా తాను ఎలక్ట్రిక్ సైకిల్ వినియోగాన్ని ప్రారంభించానని, ప్రతి ఒక్కరూ కాలుష్యాన్ని తగ్గించే అలవాట్లను అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. సైకిల్ వినియోగం ద్వారా ఆరోగ్య పరిరక్షణతో పాటు ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. పెట్రోల్ వినియోగం తగ్గించడం ద్వారా దేశ సంపదను కాపాడటంతో పాటు రాబోయే తరాలకు స్వచ్ఛమైన భూమిని అందించవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో ఒక మొక్క నాటాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. ర్యాలీ అనంతరం జెడ్.రాగంపేట ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు మద్దతు తెలిపారు.

## నూతన తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన: చలపతి రావు



**వజ్ర భారతి, కుక్కునూరు జూన్ 4:** కుక్కునూరు మండలం నూతన తాసిల్దారుగా పీవీ. చలపతి రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన తాసిల్దార్ పీవీ. చలపతి రావు మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం ఆదాయ ధ్రువపత్రాల అర్హులైన ప్రతి ఒక్కరికి చేరువచేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. అనంతరం రెవిన్యూ సిబ్బందితో సమావేశమయ్యారు. అందరూ తమ విధులు పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు.



## దళిత క్రైస్తవులకు ఎస్.సి హోదా కల్పించాలి: జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ కమిషన్‌కు వినతి...



**తణుకు, వజ్రభారతి, జూన్ 5:** రాజ్యాంగం కల్పించిన మతస్వేచ్ఛను దళితులకు కూడా వర్తింపజేయాలని, 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులలోని వివక్షాపూరితమైన 3వ పేరాను తొలగించి, దళిత క్రైస్తవులకు ఎస్.సి హోదాను పునరుద్ధరించాలని కోరుతూ దళిత క్రైస్తవ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జస్టిస్ కె. జి బాలకృష్ణణ్ కమీషన్ కు తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ డి.అశోక్ వర్మ ద్వారా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళిత క్రైస్తవ ఐక్యవేదిక కన్వీనర్ కోనాల భీమారావు మాట్లాడుతూ రాజ్యాంగంలోని 14, 15 అధికరణలు ప్రతిపాదించే సమానత్వానికి, 25వ అధికరణం కల్పించే మతస్వేచ్ఛకు 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వు పూర్తి విరుద్ధమని పేర్కొన్నారు. కేవలం దళితులు మతం మారినంత మాత్రాన కులం మారిపోతుందనే నిబంధన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన మండిపడ్డారు. "ఇతర కులాల వారు క్రైస్తవ లేదా ముస్లిం మతాల్లోకి మారినప్పుడు వారి కుల హోదా కోల్పోనప్పుడు, కేవలం దళితుల విషయంలోనే ఈ వివక్ష ఎందుకు?" అని భీమారావు ప్రశ్నించారు. మతం అనేది వ్యక్తిగతమని, కులం అనేది పుట్టుకతో వస్తుందని, కావున కుల గుర్తింపు మతంతో సంబంధం లేకుండా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక కో-కన్వీనర్ అబ్బదాసరి లాజర్, కన్వీనింగ్ కమిటీ సభ్యులు కొండే నాగేశ్వరరావు, చుక్కా జార్జి లివింగ్ స్టన్, గంజి మధు, బింకం రవికుమార్, కారుమంచి మిత్రా, సికిలే పుష్పకుమారి, దిడ్ల అశోక్, మహిమ కుమార్, రిషి తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి నిత్యవసరాలు అందజేత

**ఏలేశ్వరం,వజ్రభారతి, ప్రతినిధి,జూన్,5:-** వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీనివాస్ శ్యామల దంపతుల కుమార్తె నికిత పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సాయంతో లింగంపర్తి గ్రామంలో నిరుపేద కుటుంబానికి బియ్యం బస్తా,నిత్యవసర సరుకులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మైరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎవరైనా పుట్టినరోజు,పెళ్లిరోజు తదితర కార్యక్రమాలు ఏమైనా ఉంటే మా సేవా సమితి ద్వారా నిరుపేదలకు ఆర్థిక సాయం చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవాసమితి సభ్యులు పంతం పద్మనాభం,పెండ్యాల రాజు,అడపా శివప్రసాద్,నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## దళిత నాయకుడి అంతిమయాత్రలో వైసిపి మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు



నిడదవోలు, జూన్ 4, వజ్రభారతి: గురునాథరెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్: అకాస్మిక మృతి చెందిన నిడదవోలు పట్టణ తూర్పుగోదావరి జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ సెక్రెటరీ చిట్టే రామకృష్ణ అంతిమ యాత్రలో పాల్గొన్న నిడదవోలు నియోజకవర్గ మాజీ వైసీపీ శాసనసభ్యులు జి శ్రీనివాస నాయుడు జాతిసేవకు అంకితమైన దళిత నాయకుడు, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన ఉద్యమకారుడు ఇక లేరనే వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్న అంతిమయాత్రలో పాల్గొన్నమాజీ ఎమ్మెల్యే . ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, 'దళితుల హక్కుల సాధన కోసం జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడిని కోల్పోవడం సమాజానికి తీరని లోటు. ఆయన ఆశయాలు, సేవలు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయి. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అని అన్నారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించారు. స్థానిక ప్రజలు, దళిత సంఘాల నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై తమ ప్రియ నాయకుడికి కన్నీటి వీడ్కోలు పలికారు."వాయిస్ సామాజిక మార్పు కోసం నిరంతరం కృషి చేసిన ఆ నాయకుడి సేవలను స్మరిస్తూ, మిత్రులు భావోద్వేగంతో ఆయనకు తుది వీడ్కోలు పలికారు

## పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**నిడదవోలు జూన్ 5 వజ్రభారతి గురునాథరెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి మొక్కలు నాటి వాటి సంరక్షణకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా నిడదవోలు ప్రభుత్వ ప్రజా వైద్యశాల లైన్స్ క్లబ్ ల వద్ద మొక్కలు నాటి హాస్పటల్లోని సిబ్బందికి పళ్ళును పంపిణీ చేసిన బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రంగా వెంకటేశ్వరరావు మరియు నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యం మరియు వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే పచ్చదనాన్ని పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న పలు కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బండి సత్యనారాయణ చామంతి భీమేశ్వరరావు ఓ బి సి టౌన్ అధ్యక్షుడు కుడిపూడి నరేష్ కార్యకర్తలు, పాల్గొన్నారు



# పర్యావరణం పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో డా. ముళ్లపూడి రేణుక పిలుపు

**తణుకు, వజ్రభారతి,జూన్ 5:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా "అమ్మ పేరుతో ఒక మొక్క" కార్యక్రమాన్ని బీజేపీ తణుకు పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక 3వ వార్డు కరుటూరి చిన్న సుబ్బారాయుడు నగర్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ముళ్లపూడి రేణుక హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డాక్టర్ ముళ్లపూడి రేణుక మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు మానవాళికి సవాళ్లుగా మారుతున్నాయని, వాటిని ఎదుర్కోవాలంటే మొక్కల పెంపకం తప్పనిసరి అని అన్నారు. ప్రతి కుటుంబం తమ తల్లి పేరుతో కనీసం ఒక మొక్కను నాటి సంరక్షిస్తే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పర్యావరణ పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని ఆమె వివరించారు.





పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవచ్చని, యువత ముందుకు వచ్చి పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి యన్నమని శ్రీరామకృష్ణ, జిల్లా ఎస్సి మోర్చా ఉపాధ్యక్షులు కొడమంచిలి జితేంద్ర, జిల్లా ఐటి సెల్ కన్వీనర్ గంటా శరత్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంటా లక్ష్మి, బీజేపీ తణుకు పట్టణ ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి మణిదీప్, మాజీ ప్రధాన కార్యదర్శి రాసాబత్తుల అనుకుమార్, మాణిక్యాలరావు, పట్టణ కిసాన్ మోర్చ అధ్యక్షులు పులమాల వీరభద్రం, పట్టణ యువ మోర్చ అధ్యక్షులు ఆకుల హరి, పట్టణ ఎస్సి మోర్చ అధ్యక్షులు చదలవాడ అమృతరావు, కరాసు శివప్రసాద్, చింతపల్లి రాజు, మురళి కృష్ణ, చింతపల్లి చంద్రకళ, జావ్వాది వీరభద్రయ్య, కాజ రమేష్, బలభద్ర ప్రకాష్, వల్లభుని సుబ్బారావు, కరుటూరి బద్రి నారాయణ, కరుటూరి వెంకట్రావు, సింహాద్రి సూర్యనారాయణ పార్టీ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వెన్నుపోటు పొడవడంలో చంద్రబాబు దిట్ట

## మామకు వెన్నుపోటు పొడిచి పార్టీని లాక్కున్న దిట్ట చంద్రబాబు...ముఖ్యమంత్రిని చేసిన ప్రజలను వెన్నుపోటు పొడిచిన దిట్ట చంద్రబాబు.







**అత్తిలి, వజ్రభారతి, జూన్ 5:** వెన్నుపోటు పొడవడంలో చంద్రబాబు దిట్ట అని నాడు పిల్లనిచ్చిన మామకు వెన్నుపోటు పొడిచి పార్టీ గుంజుకుని ముఖ్యమంత్రి అయ్యాడని, నేడు సూపర్ సిక్స్ అని ఏవేవో హామీలిచ్చి ముఖ్యమంత్రి అయిన తరువాత అమలుచేకుండా రెండేళ్ల కాలంగా ప్రజల్ని వెన్నుపోటు పొడుస్తూనే ఉన్నారని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు విమర్శించారు. చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో భాగంగా అత్తిలిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ చూశామని, నేడు చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కూడా చూస్తున్నామని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన సంక్షేమ పథకాలతోపాటు సూపర్‌సిక్స్‌తో మరిన్ని పథకాలు ఇస్తామని హామీలిచ్చి ప్రజల్ని వెన్నుపోటు పొడిచారని అన్నారు. ఏ పథకాలు అమలు చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు పిల్లల్ని కనండి అంటూ పిలుపునిస్తున్నారని మండి పడ్డారు. రైతాంగాన్ని, ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని



విమర్శించారు. నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, 50 ఏళ్లకే పింఛను, గ్యాస్ బండల పేరుతో వెన్నుపోటు పొడిచారని అన్నారు. డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా అంటూ మెరిట్‌కు ప్రాధాన్యతనివ్వకుండా బ్రిడ్జ్ అనే పేకాటను కూడా స్పోర్ట్స్ కోటాగా చూపించి నిరుద్యోగుల ఊపిరి తీసేస్తున్నాడని మండిపడ్డారు.

**మద్యంతో దోచేస్తున్నారు..**

రాష్ట్ర వ్యాప్తంగా కూటమి నేతలు మద్యాన్ని ప్రధాన ఆదాయ వనరుగా చేసుకుని ఇష్టానుసారంగా దోచేస్తున్నారని మండిపడ్డారు. క్వార్టర్ బాటిల్‌కు అదనంగా రూ. 20, బీరు బాటిల్‌కు అదనంగా రూ. 30, నైట్ పాయింట్‌లో అదనంగా రూ. 70 దోచేస్తూ పేదల రక్తమాంసాల్ని రాబందుల్లా పీక్కుతింటున్నారని విమర్శించారు. అంతేకాకుండా పేకాట, క్రికెట్ బెట్టింగ్, మద్యం, మట్టి, ఇసుక ఇలా అన్నింటా దోచేస్తూ కూటమి నేతలు దోచుకో, దాచుకో, పంచుకో అనే రీతిలో ఉన్నారని దుయ్యబట్టారు. ముందుగా పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి కనకదుర్గమ్మ తల్లి ఆలయం ముందు నిరసన తెలిపి కూటమి మ్యానిఫెస్టో, సూపర్‌సిక్స్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, గ్రామ అధ్యక్షుడు పోల్నాటి చంద్ర, ఎండీ హబీబుద్దీన్, బుద్దరాతి భరణిప్రసాద్, సబ్బితి రాజేష్, మద్దాల శ్రీనివాసరావు, వెలగల అమ్మిరెడ్డి, కంకటాల సతీష్, గారపాటి నాగరాజు, అడారి శ్రీనివాసరావు, బుడితి సుజన్ కుమార్, సత్తి పవన్ మహేష్‌రెడ్డి, వంగ బాబి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు వెన్నుపోటు పాలనకు రెండేళ్లు

## హామీలు అమలు చేతకాని చంద్రబాబు సర్కారుకు వెన్నుపోటు పొడవడం బాగా తెలుసు









**తణుకు, వజ్రభారతి, జూన్ 5:** సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రజల్ని ముప్పుతిప్పలుపెడుతూ పాలిస్తున్న చంద్రబాబు వెన్నుపోటు పరిపాలనకు రెండేళ్లు పూర్తయిందని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో భాగంగా తణుకు నరేంద్ర సెంటర్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేద వర్గాలకు నిరుద్యోగభృతి, ఆడబిడ్డ నిధి ఇస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు సర్కారు వెన్నుపోటుకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108, కాపు నేస్తం వంటి పథకాలు ఎంతో పారదర్శకంగా అమలుచేస్తే వాటన్నిటినీ నిలిపివేయడమే కాకుండా ఇస్తామన్న సూపర్‌సిక్స్ కూడా అమలు చేయలేని చేతకాని చంద్రబాబు సర్కారు వెన్నుపోటు పొడవడం మాత్రం బాగా వచ్చని విమర్శించారు. ఏపీలో ఎమ్మెల్యేలంతా సంపాదనే లక్ష్యంగా మద్యం, పేకాట, జూద క్రీడలను ఆదాయ వనరులుగా పెట్టుకున్నారని మండిపడ్డారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అనే విధంగా ఉన్న ఉద్యోగాలు తీసేసి కొత్త ఉద్యోగాలు ఇవ్వకుండా నాన్చుతున్నారని అన్నారు. పేకాటలో నైపుణ్యం ఉన్న వారికి కూడా డీఎస్సీలో ఉద్యోగాలు ఇస్తూ, మెరిట్ అభ్యర్థులకూ అన్యాయం చేసి ఎక్కడో ఉంటున్న వారికి ఉద్యోగాలు ఇస్తున్నారని అన్నారు. డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను దగా చేశారని, నాణ్యత, మెరిట్‌కు పెద్దపీట వేయకుండా వారికి అనుకూలంగా ఉన్నవారికి డీఎస్సీలో ఉద్యోగాలకు ఎంపికచేసి దోచుకుంటున్నారని అన్నారు.

**తణుకులో మద్యం దోపడీ..**

తణుకు నియోజకవర్గం ఎంతో సస్యశ్యామలంగా, ప్రశాంతంగా ఉండే ప్రాంతమని కానీ నేడు మద్యం తణుకుగా మార్చేశారని మండిపడ్డారు. తణుకు నియోజకవర్గంలో ఈరెండేళ్ల కాలంలో దోపిడీ దొంగతనాలతో దోచేసుకోవడమే ప్రధాన లక్ష్యంగా ఎంచుకున్నారని, ముఖ్యంగా ఆవు మాంసం, పేకాట, గంజాయి వంటి ఆదాయ వనరులను ఏర్పరచుకున్నారని అన్నారు. మద్యం అమ్మకాల్లో కాగితాలు ఏరుకునే పేదోడి నుంచి కూడా బాటిల్‌కు రూ. 10 తీసుకునే స్థితికి దిగజారిపోయారని స్పష్టం చేశారు. నీకు రూ. 15వేలన్నారు, పీ ఫోర్ అన్నారు కానీ ఏ పథకం కూడా ఇవ్వకుండా ప్రజల్ని నిట్టనిలువునా దోచేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా దొంగల రాజ్యం దోపిడి రాజ్యం అంటూ నినాదాలు చేసి కూటమి మ్యానిఫెస్టోతోపాటు సూపర్‌సిక్స్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మారిశెట్టి శేషగిరి, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెలగల సాయిబాబారెడ్డి, పంచాయితీరాజ్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి సీతారాం, ఎంపీపీ రుద్రా ధనరాజు, పెనుమర్తి వెంకటరామన్న, మెహర్ అన్సారీ, నూకల కనకదుర్గ, చోడే గోపీకృష్ణ, సప్పా బలరామకృష్ణ, పెనుమాల రాజేష్, బెజ్జవరపు హేమశ్రీ, మమతా యాదవ్, నమ్మి ధనలక్ష్మి, గెద్దా శ్రీకాంత్, బిరుదుకోట చింతన్న, కోట నాగేశ్వరరావు, నున్న దుర్గాప్రసాద్, గెల్లా జగన్, కొఠారు రామాంజనేయులు, శిరిగిశెట్టి గోపాలకృష్ణ, పైడి సాయిసూర్య, బొల్లా దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.





## తెలంగాణ ఉద్యమంలో ఎల్లయ్య సేవలు చిరస్మరణీయం

### మాజీ మంత్రి హరీష్ రావు

### పాల్గొన్నఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వి. ఆదర్శ రెడ్డి

**తెల్లాపూర్ మున్సిపాలిటీ వజ్రా భారతి న్యూస్ జూన్ 5:** తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ కార్మిక నాయకుడు, భెల్ యూనియన్ మాజీ నాయకుడు జీ. ఎల్లయ్య గారి 85వ జయంతి ఉత్సవాలు తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని జీ. ఎల్లయ్య ఎన్క్లేవ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీ. ఎల్లయ్య విగ్రహ ప్రతిష్టాపన, కాలనీ నామకరణం, పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాలను ఆయన కుమారుడు విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు జీ. ఎల్లయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలోనూ, కార్మిక హక్కుల పరిరక్షణలోనూ జీ. ఎల్లయ్య విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. భెల్ యూనియన్ నాయకుడిగా కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. సాధారణ కార్మికుడిగా ప్రారంభించి వేలాది మంది కార్మికులకు అండగా నిలిచిన మహానేతగా ఆయనను అభివర్ణించారు. ఆయన పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసానికి వెన్నుపోటు పై నిడదవోలు మండల వైసీపీ శ్రేణుల ఆందోళన

### సూపర్ సిక్స్ హామీలపై ప్రభుత్వాన్ని నిలదీసిన వైసిపి నిడదవోలు మండల అధ్యక్షుడు పల్లారావు



**నిడదవోలు జూన్ 5 వజ్రభారతి గురునాథరెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ :** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్న వైసిపి నిడదవోలు మండల అధ్యక్షుడు అయినిడి పల్లారావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోకుండా ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు ఈ నేపథ్యంలో నిర్వహించిన 'వెన్నుపోటు కార్యక్రమం'లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సూపర్ సిక్స్ హామీ ప్రతులను దగ్ధం చేసి ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలైన నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సహాయం, రైతులకు మద్దతు వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు హామీల అమలుపై మౌనం పాటిస్తోందని, దీనివల్ల ప్రజల్లో తీవ్ర నిరాశ నెలకొందని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైసీపీ శ్రేణులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ వెలగన పోలయ్య తూర్పుగోదావరి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు మానుకొండ చంద్రబాబు మండల కార్యదర్శి దయ్యాల రమేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనకు కృషి చేయాలి

## రూ. 5 కోట్లతో తడి పొడి వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన

### సైకిల్ పై కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే రాధాకృష్ణ







**తణుకు, వజ్రభారతి, జూన్ 05:** ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు తమ సహకారం అందించడం ద్వారా త్వరలో క్లీన్ తణుకు చేయడానికి అవకాశం ఉంటుందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. తణుకు పురపాలక సంఘం పరిధిలోని రూ. 5 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన తడి పొడి వ్యర్థాల నిర్వహణ ప్లాంటు నిర్మాణానికి ఎమ్మెల్యే రాధాకృష్ణ శంకుస్థాపన చేసి మాట్లాడారు. తణుకు పురపాలక సంఘం పరిధిలో రోజుకు 50 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందని గత కొన్నేళ్లుగా ఈ చెత్త తణుకు డంపింగ్ యార్డులో పేరుకుపోతోందని అన్నారు. ఈ ప్లాంట్ ద్వారా ఏ రోజుకు వచ్చిన చెత్తను ఆరోజు తడి పొడి చెత్తగా వేరుచేసి ప్రాసెస్ చేయడం ద్వారా డంపింగ్ యార్డ్ లేకుండా చేయడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. రాష్ట్రంలో మొదటి దశలో 25 ప్లాంట్ల నిర్మాణంలో భాగంగా తణుకు పట్టణంలో ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. రాబోయే నాలుగు నెలల కాలంలో ప్లాంటు నిర్మాణం పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. అనేక సంవత్సరాలుగా ఉత్పత్తి అవుతున్న చెత్త దాదాపు 70 వేల టన్నుల చెత్తను తీసి ప్రాసెస్ చేయడానికి చర్యలు చేపట్టామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా ఈ ప్లాంట్ నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు గుర్తు చేశారు. భవిష్యత్తులో తడి పొడి చెత్తను ఏరోజుకారోజు ప్రాసెస్ చేసేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టామన్నారు. తణుకు పట్టణంలోని ప్రధాన డ్రైనేజీలు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం మున్సిపల్ సిబ్బంది మాత్రమే కాకుండా ప్రజలు తమ సహకారం అందించి ప్లాస్టిక్ వ్యర్థాల నివారణకు కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తణుకు పర్యటనకు విచ్చేసిన సమయంలో రూ. 50 కోట్ల నిడుదులు విడుదలకు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే రూ. 15 కోట్ల విలువైన పనులు చేపట్టామని రాధాకృష్ణ తెలిపారు. ఇంధనం పొదుపు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు అందుకుని ప్రతి శుక్రవారం నో వెహికల్ డే నిర్వహించాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యే రాధాకృష్ణ తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం తణుకు పట్టణంలో నిర్వహించిన పలు కార్యక్రమాలకు ఎమ్మెల్యే రాధాకృష్ణ సైకిల్ పై హాజరయ్యి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఎమ్మెల్యే తో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు సైతం సైకిళ్లపై కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# అవుట్సోర్సింగ్ ఉద్యోగులపై అధికారుల వేధింపులు నిర్మూలించాలి

### వేధింపుకు పాల్పడ్డ ప్రభుత్వ అధికారిని శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగించాలి

### అధికారి వేధింపులకు బలైన శ్రీధర్ బాబు కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి

### సంగారెడ్డి జిల్లా ఔట్సోర్సింగ్ జేఏసీ ప్రభుత్వానికి డిమాండ్



**సంగారెడ్డి జిల్లా, జూన్ 05, వజ్ర భారతి న్యూస్, రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో గిరిజన సంక్షేమ శాఖలో ఔట్సోర్సింగ్ డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ వాడ్య శ్రీధర్ బాబు (39) గారి విషాద మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ తీవ్ర దిగ్భ్రాంతి తో ఆవేదన వ్యక్తం చేస్తోంది.మృతుడి భార్య సరోజ ఫిర్యాదు మేరకు లోన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ నాయుడు పదేపదే ఫోన్ల ద్వారా వేధింపులకు గురిచేయడం, తీవ్ర మానసిక క్షోభకు గురిచేయడం వల్లే ఈ ఘటన చోటుచేసుకుందని ఆరోపణలు ఉన్నాయి. ఈ మేరకు ఆదిభట్ల పోలీసులు బీఎన్ఎస్ సెక్షన్ 108 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని, ప్రభుత్వం ద్వారా నిందితుని ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించి కఠిన చర్యలు తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బాధ్యత కుటుంబానికి ప్రభుత్వపరంగా అన్ని రకాల సహాయాన్ని అందించి, వాళ్ళ కుటుంబ సభ్యులకు ఒకరి ఉద్యోగం ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆక్సిజన్ జెసి డిమాండ్ చేస్తున్నాం అన్నారు, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ నాయక్ ఆధ్వర్యం లో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేస్తూ సంగారెడ్డి జిల్లా ఔట్సోర్సింగ్ జేఏసీ అధ్యక్షులు ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ.... బాధితులకు తగు న్యాయం చేసి, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు జరుగుతున్న వేధింపులను ప్రభుత్వం ద్వారా తక్షణమే విచారణలు జరిపించి వేధింపులకు గురిచేసే అధికారుల పైన చర్యలు తీసుకోవాలని, చాలీచాలని జీతాలతో ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువ పని చేస్తున్న గుర్తింపు లేక అవుట్సోర్సింగ్ అనేటువంటి ఒక వంకతో అనేక ఇబ్బందులు గురి చేస్తున్నందున ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కి రక్షణ కల్పించాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నామన్నారు, సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయంలో ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున నిరసన వ్యక్తం చేస్తూ మరణించిన శ్రీధర్ బాబు కు సంతాపం వ్యక్తం చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శివ శంకర్, సంగారెడ్డి జనరల్ సెక్రెటరీ అంజి బాబు,శివ,వాసు, తేజు, తదితరులు మాట్లాడుతూ, ఉద్యోగులపై కొందరు అధికారుల వేధింపులు, అవమానకర ప్రవర్తన, అధిక పనిభారం, మానసిక ఒత్తిళ్లు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి వేధింపులు ఉద్యోగుల ప్రాణాలనే బలితీసుకునే పరిస్థితులకు దారితీయడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. శ్రీధర్ బాబు మరణానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. శ్రీధర్ బాబు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సంగారెడ్డి జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ పిలుపునిస్తోంది.

# బీఎస్పీ జిల్లా కార్యదర్శిగా చెరుకుల రాజ్యం ఎన్నిక

### ముధోల్ మండల స్థాయి నుండి జిల్లా రాజకీయ రంగంలోకి

### వైద్య వృత్తి, సేవా కార్యక్రమాల వల్లే ప్రజలకు మరింత చేరువ

### రాజ్యం చేసిన సేవలే అతన్ని రాజకీయంగా నిలబెట్టాయి

### నిర్మల్ బీఎస్పీ అధ్యక్షులు జగన్ మోహన్

**నిర్మల్ జిల్లా,నిర్మల్ టౌన్,జూన్ 05(వజ్రభారతి న్యూస్):** నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలో కంటి వైద్యునిగా సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందిన చెరుకు రాజ్యం,వైద్య వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా సేవా ధర్మంగా భావించారు.పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందిస్తూ ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కంటి సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు సమయానుకూలంగా చికిత్స అందించి మంచి పేరు సంపాదించుకున్నారు.వైద్య సేవల ద్వారా ప్రజల కష్టాలను దగ్గరగా చూసిన చెరుకు రాజ్యం, సమాజంలో మార్పు తీసుకురావాలంటే రాజకీయాల్లో కూడా చురుకైన పాత్ర పోషించాలని భావించారు.ఈ ఆలోచనే ఆయనను ప్రజా సేవల దిశగా మరింత ముందుకు నడిపించింది.

**వైద్య వృత్తి నుంచి సామాజిక సేవల దిశగా:** వైద్య సేవలు అందిస్తూనే సామాజిక సమస్యలపై చెరుకు రాజ్యం ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, పేద విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం, సామాజిక న్యాయం కోసం పనిచేయడం వంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ప్రజల సమస్యలను కేవలం వినడమే కాకుండా వాటి పరిష్కారానికి కృషి చేయడం ఆయన ప్రత్యేకత.అందుకే ఆయన సేవలు వైద్య రంగానికే పరిమితం కాకుండా సామాజిక రంగంలో కూడా విస్తరించాయి.

**బీఎస్పీ సిద్ధాంతాల పట్ల ఆకర్షణ:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, కాన్షీరాం వంటి మహనీయుల ఆశయాలు చెరుకు రాజ్యంపై గాఢమైన ప్రభావం చూపాయి. సమానత్వం, సామాజిక న్యాయం, బహుజనుల అభ్యున్నతి కోసం పనిచేసే **బహుజన్ సమాజ్ పార్టీ సిద్ధాంతాల పట్ల ఆయన ఆకర్షితులయ్యారు.:** బహుజన వర్గాల అభివృద్ధి కోసం రాజకీయంగా పోరాడాలని నిర్ణయించుకున్న ఆయన,బీఎస్పీ పార్టీలో చేరి పార్టీ బలోపేతానికి కృషి ప్రారంభించారు.పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో ప్రజలకు చేరవేస్తూ బహుజన చైతన్యాన్ని పెంపొందించేందుకు కృషి చేశారు.

**పార్టీ అభివృద్ధికి నిరంతర కృషి:** బీఎస్పీ పార్టీ కార్యకర్తగా చెరుకు రాజ్యం అనేక కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించడం, యువతను రాజకీయ చైతన్యవంతులను చేయడం, సామాజిక న్యాయం కోసం పోరాడడం వంటి అంశాల్లో చురుకుగా పాల్గొన్నారు. ప్రతి కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించారు. ఆయన కృషి, నిబద్ధత, నాయకత్వ లక్షణాలను గుర్తించిన పార్టీ నాయకత్వం ఆయనకు మరింత బాధ్యతలను అప్పగించాలనే నిర్ణయం తీసుకుంది.

**నిర్మల్ జిల్లా బీఎస్పీ సెక్రటరీగా నియామకం:** చెరుకు రాజ్యం పార్టీ పట్ల చూపిన అంకితభావం, ప్రజలతో ఉన్న అనుబంధం, బహుజన సిద్ధాంతాల కోసం చేసిన కృషిని గుర్తించిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకత్వం




ఆయనను నిర్మల్ జిల్లా బీఎస్పీ సెక్రటరీగా నియమించింది.ఈ నియామకం ఆయన రాజకీయ జీవితంలో ఒక కీలక మైలురాయిగా నిలిచింది.పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు, యువతను రాజకీయంగా చైతన్యవంతులను చేయడం, గ్రామ స్థాయిలో పార్టీని విస్తరించడం వంటి బాధ్యతలను ఆయన సమర్థవంతంగా నిర్వహిస్తారని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.బహుజన ఉద్యమానికి కొత్త ఊపుచెరుకు రాజ్యం నియామకం నిర్మల్ జిల్లా బహుజన ఉద్యమానికి కొత్త ఊపునిస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వైద్యునిగా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండటం, సామాజిక సేవల్లో చురుకుగా పాల్గొనడం ఆయనకు అదనపు బలంగా మారింది.జిల్లాలోని యువత, విద్యార్థులు,బహుజన వర్గాలను పార్టీ వైపు ఆకర్షించడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని కార్యకర్తలు విశ్వసిస్తున్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం:** నిర్మల్ జిల్లా బీఎస్పీ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం చెరుకు రాజ్యం మాట్లాడుతూ,పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, బహుజన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని, సామాజిక న్యాయం సాధన కోసం బీఎస్పీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసి ప్రతి గ్రామంలో బహుజన చైతన్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. కార్యకర్తల్లో ఆనందంచెరుకు రాజ్యం జిల్లా సెక్రటరీగా నియమితులవడం పట్ల పార్టీ కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, జిల్లాలో బహుజన ఉద్యమానికి కొత్త దిశ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.అనేక మంది పార్టీ నాయకులు, సామాజిక కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

**వైద్య సేవలు -- రాజకీయ సేవలు: రెండు మార్గాలు, ఒకే లక్ష్యం**

చెరుకు రాజ్యం జీవిత ప్రయాణాన్ని పరిశీలిస్తే వైద్య సేవలు, రాజకీయ సేవలు రెండు వేర్వేరు మార్గాలైనా లక్ష్యం మాత్రం ప్రజా సంక్షేమమే అని స్పష్టమవుతుంది. ఒక వైపు కంటి వైద్యునిగా ప్రజలకు వెలుగునిస్తూనే, మరోవైపు బహుజన రాజకీయాల ద్వారా సామాజిక న్యాయం కోసం పోరాడుతున్నారు.ఇలాంటి నాయకులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పలువురు అభిప్రాయపడుతున్నారు.ముగింపు ముధోల్‌లో కంటి వైద్యునిగా ప్రారంభమైన చెరుకు రాజ్యం ప్రస్థానం, సామాజిక సేవల ద్వారా బహుజన రాజకీయాల దిశగా సాగి నేడు నిర్మల్ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ సెక్రటరీ స్థాయికి చేరుకోవడం ఆయన కృషి, పట్టుదల, ప్రజా సేవా దృక్పథానికి నిదర్శనం. ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేసే నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది. రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో నిర్మల్ జిల్లాలో బహుజన ఉద్యమం మరింత బలోపేతం కావాలని ప్రజలు, కార్యకర్తలు ఆశిస్తున్నారు.

Printed, Published, Edited & Owned by PAMMI YEDUKONDALU, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
Printed at SRI SATYA OFFSET PRINTERS, Venkatrama Theater Street, TADEPALLIGUDEM - 534 102, West Godavari Dt., A.P. Editor : PAMMI YEDUKONDALU



## రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు ను కలిసిన ఈర్ల రాజు ముదిరాజ్



**అమీన్పూర్ మున్సిపల్, జూన్05, (వజ్ర భారతి న్యూస్):** హైదరాబాదులో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును బీజేపీ నాయకుడు ఈర్ల రాజు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గంలో పార్టీ చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై నిర్వహిస్తున్న ఉద్యమాలు, సంస్థాగత బలోపేత చర్యలపై విస్తృతంగా చర్చించారు. స్థానిక స్థాయిలో పార్టీ విస్తరణకు తీసుకుంటున్న చర్యలను ఈర్ల రాజు ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షుడికి వివరించారు. రామచంద్రరావు మాట్లాడుతూ పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా నాయకత్వం, ప్రజాప్రతినిధుల మార్గదర్శకత్వంలో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ఈర్ల రాజు ముదిరాజ్ తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ భేటీ సానుకూల వాతావరణంలో జరగడంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొందని ఆయన వెల్లడించారు.

## ఇస్నాపూర్ పరిధిలో 4 నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటుకు కృషి

### లోవోల్టేజ్ సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు

### పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరువు, జూన్ 05, వజ్ర భారతి న్యూస్, రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రజలకు లో వోల్టేజ్ సమస్య ఉత్పన్నం కాకుండా నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇస్నాపూర్ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపల్ తో పాటు నాగులపల్లి, వెలిమెల, కొల్లూరు, భానూరు, నందిగామ, క్యాసారం పరిధిలో ఇటీవల పెద్ద ఎత్తున నూతన కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు. ఇందుకు అనుగుణంగా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని సూచించారు. లో వోల్టేజ్ సమస్య ఉత్పన్నం కాకుండా పి టి ఆర్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. నూతనంగా కర్దనూర్, వెలిమల తాండ, నాగులపల్లి డబుల్ బెడ్ రూమ్ సముదాయం, పాశమైలారం పరిధిలో ఔట్ డోర్ సబ్స్టేషన్ల ఏర్పాటు కోసం త్వరలో రెవెన్యూ అధికారులతో చర్చించి స్థలాలు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ముత్తంగి పరిధిలో ఇండోర్ సబ్ స్టేషన్ కోసం సైతం స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

## అడ్డగోలు ధరలతో ప్రజలపై భారీ భారం

### భూముల మార్కెట్ విలువల పెంపుపై ఆగ్రహం

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**గుమ్మడిదల మున్సిపాలిటీ, జూన్ 05, (వజ్ర భారతి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం భూముల మార్కెట్ విలువలను అమాంతం పెంచి ప్రజలపై భారీ ఆర్థిక భారం మోపుతోందని పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని సీజీఆర్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని భూముల మార్కెట్ విలువలను 25 శాతం నుంచి 100 శాతం వరకు పెంచడం దారుణమని మండిపడ్డారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఒక్కసారిగా ఇంత భారీ పెంపు చేపట్టడం ప్రజలను ఇబ్బందులకు గురిచేయడమేనని పేర్కొన్నారు. భూముల కొనుగోలు, విక్రయాలతో పాటు రిజిస్ట్రేషన్లపై కూడా అదనపు భారం పడుతుందని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలు సొంత ఇంటి కల నెరవేర్చుకోవడం మరింత కష్టతరంగా మారుతుందని, రైతులు భూముల కొనుగోళ్ల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను పక్కనపెట్టి ప్రభుత్వ ఆదాయం పెంచుకోవడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం కొత్త భారాలు మోపడం సమంజసం కాదని పేర్కొన్నారు. భూముల మార్కెట్ విలువల పెంపు నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహణ

### ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

### న్యాయమూర్తి ఎం.హేమలత, జూనియర్ సివిల్ జడ్జి కమ్ చైర్మన్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్






**నర్సాపూర్ మున్సిపల్, జూన్ 05, వజ్ర భారతి న్యూస్, జిల్లా రిపోర్టర్(బి.మహేందర్):** మెదక్ జిల్లా నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ఆవరణలో మొక్కలు నాటి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొనిఈ సందర్భంగా న్యాయమూర్తి ఎం.హేమలత,మాట్లాడుతూ,పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించేందుకు కంకణబద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు.మొక్కలు పెరిగి వృక్షాలుగా మారడం ద్వారా మానవాళికి అవసరమైన ప్రాణవాయువును అందిస్తాయని,పర్యావరణ సమతుల్యతను కాపాడుతాయని తెలిపారు.అలాగే,వృక్ష సంపద పెరగడం వల్ల సకాలంలో వర్షాలు కురిసి వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందని, పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ ద్వారానే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ సభ్యులు ఇతర అధికారులు పాల్గొని ముందుగా న్యాయమూర్తి ఎం హేమలత మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నర్సాపూర్ ఏ.రంజిత్ రెడ్డి, ఎఫ్ ఆర్ ఓ దివ్య, లీగల్ సర్వీస్ న్యాయవాది కె.రాజు నాయక్, ఏ ఎస్ ఐ ఎం.డి. ముజీబ్,డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సిద్ది రాములు,సెక్షన్ ఆఫీసర్ ఎం.సాయిరాం, కోర్టు సూపరిటెంట్ జె.శ్రీనివాస్,సీనియర్ న్యాయవాది స్వరూప రాణి,జె.రవి నాయక్, కోర్టు సిబ్బంది,లీగల్ సర్వీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కమిషనర్ కు ఘన స్వాగతం

### పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించిన ప్రజా ప్రతినిధులు

### నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ సుష్మా గణేష్ చైర్మన్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్



**గడ్డపోతారం మున్సిపాలిటీ, జూన్ 05, (వజ్ర భారతి న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని గడ్డపోతారం మున్సిపల్ నూతన కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ ని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ కి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలు, వార్డుల వారీగా ఉన్న సమస్యలపై చర్చించారు. పట్టణ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించి మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని నిర్ణయించారు. ప్రతి వార్డులో అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలు అందించాలని కోరారు. పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికులకు ఐదు నెలల బకాయిలు చెల్లించాలి

### భగీరథ కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలి..సీఐటీయూ జిల్లా నాయకులు కడారి నాగరాజు



**మెదక్ జిల్లా నర్సాపూర్, జూన్ 05 వజ్ర భారతి న్యూస్,రిపోర్టర్, (పి.బిక్షపతి):** మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకా వ్యాప్తంగా మిషన్ భగీరథ (భూరత్న) కాంట్రాక్టు కార్మికులకు గత 5నెలలుగా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్కూల్ ప్రారంభం అవుతున్న సమయంలో వేతనాలు రాకపోవడంతో మనోవేదనతో సతమాతవుతున్నారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు ఆవేదన వ్యక్తం చేసారు. శుక్రవారం నర్సాపూర్ చిల్డ్రన్స్ పార్క్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరలా నుండి బి ఆర్ సి (భూరత్న కాంట్రాక్టు ) లో పనిచేస్తున్న 10 మండలాల కార్మికులు సుమారు 140 మంది పనిచేస్తున్న వారికీ సౌకర్యాలు కల్పించడంలో, నెల నెల వేతనం వేతనాలు చెల్లించేదంట్లో తీవ్ర అలసత్వం చూపిస్తున్నారని మండిపడరు. ఒకవైపు పెరుగుతున్న ధరలు మరొక వైపు సమయానికి వేతనాలు రాకపోవడంతో కార్మికులు అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నారని గుర్తుచేసారు. ఒకొక్క లైన్ మెన్ కీ 5 నుండి 8 గ్రామాలు తిరగాల్సి వచ్చిన ఇచ్చే 8500 నుండే పెట్రోల్ పోసుకొని తిరుగుతున్నారని వారికీ పెట్రోల్ అలావెన్స్ ఇవ్వాలని కోరారు. సమయానికి వేతనాలు రావడం లేదని కొంతమంది కార్మికులు మనివేసిన చోట కొత్త కార్మికులను తీసుకున్న వారికీ ఈఎస్ఐ, పియప్.సౌకర్యం కల్పించకపోవడం మూలంగా సుమారు 30 మంది కార్మికులు నష్టపోతున్నరన్నారు. పెండింగ్ వేతనాలు, సేఫ్టీ వస్తువులు (షూస్, డ్రెస్, టార్చ్ లైట్ ) కల్పించాలని, కార్మికులు వారవారం లాంగషిట్ అంటే సమయానికి సర్పంచ్, కార్యదర్శి లు దొరకాక ఇబ్బందులు ఎదురకొంటున్నారు కాబ్బటి నెలకు ఒకసారి తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో నర్సింలు, కుమార్, సురేష్, భాస్కర్, అశోక్,భిక్షపతి, రాములు తదితరులు పాల్గొన్నారు.




## వెంకట్రావు పేట చౌరస్తాలో రైతుల ధర్నా

**మెదక్ జిల్లా కౌడిపల్లి, జూన్ 05వజ్ర భారతి న్యూస్, రిపోర్టర్ (పి.బిక్షపతి):** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట చౌరస్తాలో రైతులు శుక్రవారం ఆందోళనకు దిగారు. నెల రోజులుగా తమ వద్ద వడ్ల ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని. వర్షాల వల్ల ధాన్యం కుప్పలు మొలకలు వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తే నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని రైతులు మండిపడ్డారు. ఇకపై ఏ అధికారి వచ్చినా ధాన్యం తీసుకెళ్లేందుకు లారీలతోని రావాలని. వెనక్కి తగ్గేది లేదని రోడ్డుపై బటాయించి ధర్నా చేశారు. వీటి ధర్నాను స్థానిక పోలీసులు సర్ది చెప్పి ధర్నాను విరమించడం జరిగింది.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : గ్రామ సర్పంచ్ కుతుబుద్దీన్



**మెదక్ జిల్లా కౌడిపల్లి, జూన్ 05 (వజ్ర భారతి న్యూస్,రిపోర్టర్ (పి.బిక్షపతి):** మెదక్ జిల్లా కౌడిపల్లి వెంకట్రావుపేట గ్రామంలో ప్రకృతి పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని,ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమంలోపాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ కూతుబుద్దిన్ కలిసి వివిధ రకాల మొక్కలను నాటారు. అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ కుతుబుద్దిన్ మాట్లాడుతూ ప్రకృతి వనరుల పరిరక్షణ, పచ్చదనం పెంపు, వాతావరణ కాలుష్య నియంత్రణలో మొక్కల పాత్ర అత్యంత కీలకమని వివరించారు.మొక్కలు మానవాళికి ప్రాణవాయువును అందించడంతో పాటు భూగర్భ జలాల పరిరక్షణ, వాతావరణ సమతుల్యత, జీవవైవిధ్య సంరక్షణలో ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి కుటుంబం కనీసం కొన్ని మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా అవి పెద్ద చెట్లుగా ఎదిగే వరకు సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన పర్యావరణం, పచ్చని ప్రకృతిని అందించాలంటే సమాజంలోని ప్రతి వ్యక్తి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని వారు కోరారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని అన్నారు.



## “నెట్ జీరో హెల్తీ క్యాంపస్” కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్

**గోరంట్ల,వజ్ర భారతి జూన్ 05:-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన “నెట్ జీరో హెల్తీ క్యాంపస్” కార్యక్రమంలో భాగంగా,ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోరంట్లలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ,హరిత వాతావరణాన్ని పెంపొందించలని విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతను పెంచడం, సంక్షేమ వసతి గృహాలను పచ్చదనంతో కూడిన మోడర్న్ వసతి గృహాలుగా తీర్చిదిద్దాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి జి.రెడ్డి బాలాజీ,జిల్లా షెడ్యూల్డ్ తెగల సంక్షేమ అధికారి మోహనరామ్, డ్వామా పిడి విజయ్ ప్రసాద్ , ఇతర జిల్లా అధికారులు,హాస్టల్ సిబ్బంది,విద్యార్థులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదిగ సామాజిక భవన స్థలం పై పెద్దల కన్ను

**దళితులపట్ల చిన్న చూపు.... దారి కావాలంటూ ఒత్తిళ్ళు**



**తాళ్లపూడి, వజ్ర భారతి జూన్ 5:** జిల్లా కలెక్టర్, కొవ్వూరు శాసనసభ్యులు, రెవెన్యూ డివిజన్ అధికారుల అధ్యక్షతన కొవ్వూరు ఆర్ డి ఓ కార్యాలయం వద్ద జరిగిన ప్రజా సమస్యల పరిస్కార వేదికలో తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామ పరిధి లోకి వచ్చే పైడిమెట్ట గ్రామానికి చెందిన పలు సమస్యల పరిష్కారానికి వినతి పత్రాలు అందించినట్లు గ్రామస్తులు తెలిపారు. పైడిమెట్ట గ్రామం లో మాదిగ సామాజిక భవనం స్థలం ఆక్రమణలకు గురికాకుండా చూడాలని, ఆస్థలంలో మంచి నీటి కుళాయి, సామాజిక భవనానికి విద్యుత్ సదుపాయం కల్పించాలని, సామాజిక భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. అలాగే గ్రామంలో ఉన్న విద్యుత్ కోత సమస్య కు పరిస్కారం గా 3 ఫేజ్ కరెంట్ నిరంతరాయంగా ఉండేలా ట్రాన్సఫార్మర్స్ ఏర్పాటు చేయాలని వేరు వేరు వినతి పత్రాలను అందించామని వారు తెలిపారు. గ్రామ పెద్దలు పసలపూడి ఆశీర్వాధం, కొప్పాక జవహర్, జగ్జీవన్ సమైఖ్య అధ్యక్షులు డా జొన్నకూటి ప్రమోద్ కుమార్, ఉపాధ్యక్షులు కొల్లి చినబాబు, సెక్రటరీ కొడమంచిలి విమల్, కొప్పాక రాంబాబు లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు ఈ సి డి (బాల్యారంభ అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన) ట్రైనింగ్ ఇచ్చిన సరస్వతి





**తుగ్గలి జూన్ 5 (వజ్ర భారతి న్యూస్):** తుగ్గలి మండల పరిధిలోని ఎంపీడీవో ఆఫీస్ నందు అంగన్వాడీ టీచర్లకు ఈ సి డి (బాల్యారంభ అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన) ట్రైన్ నిర్వహించబడినది 0-6 సంవత్సరాల పిల్లలలో వైకల్యాలను, అభివృద్ధి ఆలస్యాలను గుర్తించి నవ చేతన మొబైల్ ఆధారిత అభివృద్ధి స్క్రీనింగ్ అంగన్వాడీ టీచర్ల ద్వారా చేయబడుతుంది పిల్లలలోని వైకల్యాలను అభివృద్ధి ఆలస్యాలను గుర్తించి వారికి మెరుగైన సేవలు అందించడం ద్వారా పిల్లలకు మంచి భవిష్యత్తు అందించవచ్చనే ఆశయంతో ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ల ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది తుగ్గలి మండలంలో గల అంగన్వాడీ టీచర్లకు మొదటి బ్యాచ్ కి ఈరోజు ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తుగ్గలి మండలం మెడికల్ ఆఫీసర్ ప్రవీణ ఐ సి డి ఎస్ సిడిపిఓ లలిత సూపర్వైజర్ అంబిక,శకుంతల పి హెచ్ ఎన్ సరస్వతి ట్రైనింగ్ ఇచ్చారు

# ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు

### ప్రతి అర్జీకీ తక్షణ పరిష్కారం చూపండి

### ప్రజా గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**పుట్టపర్తి,వజ్ర భారతి (సత్యసాయి జిల్లా ప్రతినిధి)జూన్ 5:-** ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలే మనకు దేవుళ్లని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికార యంత్రాంగానీకి సూచించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అధికారులతో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ లో, ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, పింఛన్లు,గృహాలు,తాగునీరు, రహదారులు,విద్యుత్,సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సుమారు 26 మంది ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేశారు.ప్రతి సమస్యను ఓపికగా విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి,సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ...ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చూడాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా కృషి చేయాలని తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని,ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుని పీజీఆర్ఎస్ కు 74 అర్జీలు

**ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ హాజరు. ..ప్రజా సమస్యలపై అందిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపాలి**





**కోటనందూరు,జూన్ 05, వజ్రభారతి:** ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు కార్యక్రమంలో అందిన అర్జీలను ప్రత్యేక ప్రాధాన్యతను ఇచ్చి నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు కార్యక్రమంలో భాగంగా వరుసగా నాలుగో వారం శుక్రవారం తుని నియోజకవర్గ స్థాయిలో తుని ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్.. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, పెద్దాపురం ఆర్డీవో పి.కృష్ణ మూర్తి, తుని నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎన్.శ్రీధర్ తదితరులతో కలిసి హాజరై, తుని నియోజకవర్గం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల నుంచి నేరుగా దరఖాస్తులను అర్జీలను స్వీకరించారు. పింఛన్లు, ఇళ్ల స్థలాల మంజూరు, సధరం సర్టిఫికెట్, భూ రికార్డులు ఆన్ లైన్ లో నమోదు, రీ సర్వే, పంట నష్టం, సీసీ రోడ్లు, డ్రైన్స్, మురుగు కాలువలు, పారిశుద్ధ్యం, స్మశాన వాటికల్లో షెడ్ ఏర్పాటు, విద్యుత్తు వంటి అంశాలపై 74 అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను సంబంధిత అధికారులకు సూచిస్తూ నిర్ణీత గడువులోపు తగిన పరిష్కారాల అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గత మూడు వారాలలో ప్రజల నుంచి అందిన అర్జీల పరిష్కారం ప్రగతిని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు గ్రామస్థాయిలో ఉన్న సమస్యలకు అక్కడిక్కడే పరిష్కారించే ఉద్దేశంతో జిల్లాలో “ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు” కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కరించునేందుకు దోహద పడుతుందన్నారు. గ్రామ ప్రజలు నేరుగా అధికారులను కలుసుకుని తమ సమస్యలు పరిష్కరించుకునే మంచి అవకాశమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలను పారదర్శకంగా, వేగంగా పరిష్కరించాలని, గ్రామ స్థాయిలో సమస్యలకు అధిక ప్రాధాన్యతనిచ్చి, నాణ్యతతో అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల్లో నమోదైన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారులు సంతృప్తి స్థాయిని పెంచేలా తగిన పరిష్కార నివేదికలు ఇవ్వాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తుని తహసీల్దార్ జీవీఎస్.ప్రసాద్, ఎంపీడీవో జి. మరిడయ్య, డ్వామా ఏపీడీ ఎం బాను ప్రకాష్ అన్ని శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనఅందరి పైన ఉంది

**శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి..**

**భావితరాలకు పచ్చని ఆరోగ్యవంతమైన ప్రకృతిని అందిద్దం..జగదీశ్వరి..**



**పోలవరం జూన్ 5( (వజ్ర భారతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలవ రం నియోజకవర్గం చేగొండపల్లి పంచాయతీలో నిర్వహించిన పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని కార్మికులతో కలిసి పంచాయతీ ఆవరణలో శ్రమదానం చేసి పిచ్చిమొక్కలను శుభ్రం చేశారు. అనంతరం పరిశుభ్రత , పర్యావరణ పరిరక్షణ వల్ల కలుగు లాభాలు గురించి కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. అనంతరం పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవాళికి లభించిన విలువైన సంపద పర్యావరణం అని దానిని భావితరాలకు శుభ్రంగా ఆరోగ్యవంతంగా అందించవలసిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచే బాధ్యతను తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకోవాడం, కాలుష్యాన్ని నివారించడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం ద్వారా వాతావరణ సమతుల్యత ఏర్పడుతుందని దాంతో పర్యావరణం పరిరక్షించబడుతుందని ఆమె పేర్కొన్నారు. భావితరాలకు పచ్చని ఆరోగ్యవంతమైన ప్రకృతిని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ సభ్యులు సత్తి , కూటమి నాయకులు, స్వర్ణ గ్రామం సిబ్బంది , ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

## కూటమి మేనిఫెస్టోను దహనం చేయడం ప్రజల ఆశలను దహనం చేయడమే..

**వైసిపి అరాచకాల ను ఖండించిన కూటమి నాయకులు.**





**కోటనందూరు,జూన్ 05, వజ్రభారతి :** వైసిపి విధ్వంసకర పాలనలో అధోగతి పాలైన ఆంద్ర ప్రదేశ్ పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుంటే ఓర్వ లేక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుష్ప్రచారానికి ఒడి గడుతున్నారని తుని మండల టీడీపీ నేతలు ఆరోపించారు.కూటమి మేనిపేస్టోను వైసీపీ దహనం చేయడం అంటే ప్రభుత్వ ప్రజల ఆశలను దహనం చేయడమేనని టీడీపీ నేతలు పోలిశెట్టి రామలింగేశ్వర రావు,అప్పన రమేష్,.బోడాల జమీలు,కంకిపాటి రమణ,ఉగ్గిన శ్రీను, తుమ్మలపల్లి నాని,చోడిశెట్టి శేషగిరి అన్నారు. కాకినాడ జిల్లా తుని మండలం తేటగుంట క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో టీడీపీ నేతలు మాట్లాడుతూ అభివృద్ధికి జగన్ గొడ్డలి పోటు వేయడమే లక్ష్యం చేసుకున్నారని ఆరోపించారు.

**ఒకవైపు సూపర్ సిక్స్ సూపర్ హిట్**

చేస్తున్న కూటమి ప్రభుత్వం రాబోయే మూడేళ్ల లో వైసీపీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి అంశాన్ని పరిపూర్ణంగా అమలు చేసే విధానాన్ని అడ్డుకోవడమే అజెండాగా వైసీపీ పెట్టుకుందని టీడీపీ నేతలు తూర్పారబట్టారు.